# బలవంతముగా రాజు

# (6:1-15)

జాన్ బార్టన్ అనే మిషినెరీ యుగాండాలోని బసోగా ప్రజల మధ్య పని చేసేవాడు. అతడు ఒక గ్రామంలో రెండు భాషల్లోని బైబిళ్లను చూస్తూ వాటిని చదవడానికి ప్రయత్నిస్తున్న ఒక వృద్ధుని చూచాడు. ఆ రెండింటిలో ఏదీ తన సొంత భాష కాదు. అందువలన ఆ వృద్ధుడు మాటలను గ్రహించడానికి తంటాలు పడుతున్నాడట. జాన్ లుసోగా భాషను ఎక్కువగా మాట్లాడ లేడు, ఆ వృద్ధునికి ఇంగ్లీషు రాదు. ఆ మనుష్యుడు చదువ ప్రయత్నిస్తున్నదేదో వారిద్దరు మాట్లాడుకొనడానికి ప్రయత్నించారట. బైబిలు సందేశాన్ని పొందాలంటే బసోగా ప్రజలకున్న సమస్య ఏమంటే, బసోగవారు "మీ భాషను కొనాలని" అతడు జాన్ (మిషినెరీ)తో అన్నాడట. మొదట్లో తాను వింటుంది ఏమో జాన్ గ్రహించలేక పోయాడట. ఏదియెలాగున్నా, ఇంగ్లీషు మాట్లాడే పాఠశాలల్లో ఫీజు కట్టి ఇంగ్లీషు నేర్చుకొంటే బైబిలు చదివి చర్చించగల సామర్థ్యం వస్తుందని అతడు చెప్పినట్టు చివరికి జాన్ గుర్తించాడు.

జాన్ తన ప్రత్యుత్తరాన్ని యిలా తెలిపాడు:

> "ధారాళంగా" ఆ వర్తమానాన్ని బసోగలో తెచ్చేలా నేను అతని భాషను నేర్చుకొంటున్నానని ఆ వృద్ధునికి తెలిపాను. అతడు ఉల్లసించాడు. తనను చూడ తిరిగి రమ్మని అతడు నన్ను కోరాడు.
>
> "ఆ వాక్యము శరీరధారియై మన మధ్య తన నివాసాన్ని ఏర్పరచుకొన్నాడు." అంటే, యేసు మన వద్దకు వచ్చాడు. ఆయన మన భాష మాట్లాడాడు. ఆయన మన లోకంలో నివసించాడు. ఆయన మనలో ఒకనివంటివాడయ్యాడు. ఆయన ఖాళీని కలిపాడు; అది మనచేత చేయనియ్యలేదు. మరియు ఆ విధానంలో, ఆయన తన మహిమను మనకు కనుపరచాడు. "తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె (కృపాసత్య సంపూర్ణుడుగా) మనము ఆయన మహిమను కనుగొంటిమి."[1]

జాన్ బార్టన్ వంటి ప్రజలు యేసును గూర్చిన సందేశాన్ని ఎప్పుడు పంచుకొన్నా, దేవుని యొక్క మహిమ బయలుపరచబడుతుంది. యోహాను 6:1-15లో దేవుని మహిమ మరోసారి కన్పించింది. ఈసారి అది యేసు అయిదువేల మందికి ఒక్కసారే ఆహారం పెట్టడంలో కన్పిస్తుంది.

### కథ (6:1-15)

యూదుల పండుగ దినంలో యెరూషలేములో యేసు చేసిన ఉపదేశం యోహాను

5వ అధ్యాయంలో దాఖలు చేయబడింది. గలిలయ సముద్రాన్ని ఆయన తన శిష్యులతో దాటి గలిలయ ప్రాంతానికి చేరుకున్నప్పుడు 6వ అధ్యాయం మొదలౌతుంది. ఆ సమయానికి ఆయన ఖ్యాతి హెచ్చు స్థాయికి చేరుకుంటుంది. ప్రజలు యింకను ఆయన చేసిన అద్భుతమైన "సూచక క్రియలను" గూర్చి మాట్లాడుకొంటున్నారు. 2వ వచనంలో గ్రీకులో మూడు అసమాపక క్రియా వాచకాలున్నాయి, అవి కొనసాగింపబడుతున్న కార్యాలను సూచిస్తున్నాయి. మరోవిధంగా చెప్పాలంటే, "యేసు చేయుచు వచ్చిన వాటిని చూస్తూ ఉండడడానికి జనులు వస్తూ ఉన్నారు" అనేది ఆ లేఖన భాగం యొక్క అర్థం.

ఈ సంఘటనను గూర్చి యోహాను యిచ్చే యింకో వివరణ ఏమంటే, "అప్పుడు పస్కా అను యూదుల పండుగ సమీపించెను" (6:4). "యూదుల పస్కా పండుగ సమీపించినప్పుడు" (2:13ఎ), దేవాలయం శుద్ధి చేయడం కూడా జరిగింది. ఆ దినాన అంతమంది జనులు ఎందుకు ఆయనను చూడడానికి, వినడానికి వచ్చారనేది వివరించ డానికి అది అల్పమైన వివరణయై ఉండవచ్చు. మొదటి శతాబ్దపు యూదులకు పస్కా పండుగ సీజన్‌లో దేశభక్తి భావాలు పొంగిపొర్లుతూ ఉండేవి. ప్రతి సంవత్సరం ఆ సీజన్‌లో కూడి వచ్చి యెరూషలేములో వేచియుండి, తమ పైనున్న రోమా అధికారులను కూలద్రోసి, ఇశ్రాయేలీయులకు స్వాతంత్ర్య సామ్రాజ్యాన్ని ప్రసాదించే తన మెస్సీయ వస్తాడేమోనని కనిపెట్టేవారు.

తత్ ఫలితంగా, అద్భుతాలను చేయడంవలన ఆయన గలిలయ ప్రజలను ఉద్రేకపరచాడు మరియు పస్కా పండుగ సమీపమైయుండగా, అనేక సంవత్సరాలుగా తాము కనిపెట్టుకొంటున్న ఇశ్రాయేలు రాజు యేసే అయ్యుండవచ్చుననే బలీయమైన ఎదురు చూపులతో యూదులు నిండి ఉన్నారు! ఆ దినమున అయిదువేల మంది ఆయనను వెంబడించినప్పుడు (6:10), కుతూహలం కొద్ది వారు కూడివచ్చిన జనం కాదు. దానికి బదులు, తమ మెస్సీయతో యుద్ధానికి వెళ్ల సమర్థులైయున్న ఉడుకు రక్తపు యోధులైన యూదులు. వ్యవసాయధారులు తమ పారలను ప్రక్కన పెట్టారు, వ్యాపారులు తమ దుకాణాలను మూసివేశారు. యేసు బోధను వినడానికి వారు దూరంగా ఉన్న గలిలయ సముద్ర ప్రాంతానికి వచ్చారు.

జనులు సమూహాలుగా కొండ చరియలకు తన వద్దకు రావడం యేసు చూచినప్పుడు, ఆ ప్రాంతపువాడైన ఫిలిప్పును చూచి (1:44), "వీరు భుజించుటకు ఎక్కడనుండి రొట్టెలు కొని తెప్పింతుమని" అడిగాడు (6:5బి). యేసు చేసిన యితర సూచక క్రియలను ఫిలిప్పు బాగుగా ఎరిగినవాడైనను, అతడు తన అవిశ్వాసాన్ని ప్రదర్శించుతూ, "వారిలో ప్రతివాడును కొంచెము కొంచెము పుచ్చుకొనుటకైనను" ఎనిమిది నెలల కూలి కూడా చాలదని బదులిచ్చాడు (6:7). ఆ జన సమూహాలకు ఏమి చేయాలో యేసు ఎరిగే ఉన్నాడు.

ఆ సమయానికి, "-ఇక్కడ ఉన్న యొక చిన్నవాని యొద్ద[2] అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు ఉన్నవి గాని, యింత మందికి ఇవి ఏమాత్రమని" అంద్రెయ అన్నాడు (6:9). యోహాను సువార్తలో అంద్రెయ యితరులను ప్రభువు వద్దకు నడిపించే పాత్రను నిర్వహించినవాడుగా కన్పిస్తాడు[3] నేడు మార్కెట్టులో కన్పించేలా ఆధునిక పాఠకులు

"రొట్టెలను," "చేపలను" నిర్వచింపకుండ జాగ్రత్తపడాలి. ఆ రొట్టెలు చిన్న సైజులోని గుండ్రంగా ఉండే బార్లి రొట్టెలు – అవి ఆ దేశపు పేదవాని మధ్యాహ్నపు భోజనమంత. చేపలు భోజనంలో రుచికొరకు నంజుకునే పరిమాణంలో ఉన్నవైయుండవచ్చు. ఏదియెలాగున్నా, దేవుని కుమారునికి అవి చాలినంతయై ఉన్నాయి!

జనసమూహాలను నేల గడ్డిపై కూర్చుండ బెట్టుడని యేసు తన శిష్యులకు చెప్పగా వారు ఆ ప్రకారము చేశారు. తరువాత ఏమి జరిగిందనేది నమ్మశక్యంకానిది. అయిదు చిన్న రొట్టెలు రెండు చిన్న చేపలతో అయిదు వేలమందికి ఎలా భోజనం సరిపోయిందో, తరతరాలుగా ఆ వివరణ తెలుసుకోడానికి జనులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఏదియె లాగున్నా, అది నమ్మశక్యము కాని అద్భుతమని యోహాను ప్రకటించాడు: అందులో యేసు వాటిని పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, రొట్టెలను చేపలను రెట్టింపులుగా చేసాడు. "వారు తృప్తిగా తినిన తరువాత" మిగిలిన "ఆ అయిదు యవల రొట్టెల ముక్కలు పోగుచేసి పండ్రెండు గంపలు నింపిరి" (6:11, 12). ఆ అయిదువేల మంది పురుషులు యుద్ధమునకు పోవడానికి సిద్ధమైనంత బలం గలవారు – ఆ జన సమూహమంతా ఆకలితో ఎంతో ఎక్కువగా తినగలిగినవారు!

జనులు ఆ "సూచక క్రియను" చూచినప్పుడు (6:14), దేవుని కరుణా హస్తము యేసుపై ప్రత్యేకంగా ఉన్నట్టు వారు గ్రహించారు. "–నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని" వారు చెప్పుకొన్నారు (6:14). రాబోవు ప్రవక్త అనే ఎదురు చూపు ధర్మశాస్త్రంలో మోషే చేసిన ఈ ప్రతిపాదన మీద ఆధారపడింది: "... నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నా వంటి ప్రవక్తను నీ సహోదరులలో నీకొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను" (ద్వితీయో. 18:16).

కొన్ని వచనాల తరువాత మోషే దేవుని మాటలను కోట్ చేశాడు: "వారి సహోదరులలోనుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును" (ద్వితీయో. 18:18). ఈ మాటలు వారి చెవులలో ప్రతిధ్వనించుతూ, దేశభక్తి కలలు వారి హృదయాల్లో మంటలు రేపుతూ ఉండగా, ఉద్యమకారులుగా ఉండబోయే ఆ అయిదువేల మంది "రాజుగా చేయుటకు వారు వచ్చి తన్ను బలవంతముగా పట్టుకొనన బోవుచున్నారని యేసు ఎరిగి, మరల కొండకు ఒంటరిగా వెళ్లెను" (6:15). ఆలాటి ఉద్దేశాన్ని తేలికగా అంచనా వేయకూడదు. యేసును వారు రాజుగా చేసికొని ఉన్నట్టయితే, వారి చర్యలను యుద్ధము యొక్క ప్రకటనగా రోమా అధికారులు చూచియుండేవారే. ఒకనిని సింహాసనం ఎక్కించాలంటే మరొకని గద్దె దించాలన్న మాటే కదూ? ఏది కాకపోయినా, అది వారి ఉద్దేశమైయుంది!

## మిగిలిన కథ

లేఖనంలో ముందుకు వెళ్లేముందు, ఆ దినాన ఆ అయిదువేల మంది ఏమి అనుకుంటున్నారో ఊహించుదాం. యేసు తమ రాజని వారు ఒకసారి ప్రకటించితే,

ఏమి సంభవించాలని వారు ఎదురు చూచియుంటారు? యేసు చేసిన అద్భుత భోజనం వారు కడుపార తిన్న తరువాత, ఎక్కడో ఆయన ఒక ఖడ్గాన్ని కనుగొని వ్యవసాయదారులు, వ్యాపారులతో కూడిన ఆ జన సమూహానికి తలా ఒక ఖడ్గం వచ్చేలా అధికం చేసి ఒక సైన్యంగా రూపొందింపజేయమని కోరియుంటారా? అప్పుడు, వారి ఖడ్గాలు సూర్య కాంతిలో తళతళలాడుతూ ఉండగా, గలిలయ సముద్రం దాటి వారు తిబిరయకు వ్యతిరేకంగా దండెత్తుతారా? కొద్ది కాలంలోనే, వారు పట్టణాన్ని కబళించుకొని వారి చివరి (గమ్యమైన) గురియైన యెరూషలేము మీదికి వెళ్లతారు. అది పస్కా సీజన్ అయ్యున్నందున, రోము యొక్క భద్రతా దళాలు అక్కడ స్థావరం ఏర్పరచుకుంటాయి. ఆ యుద్ధం భయంకరంగా ఉండబోతుంది, కాని చివరకు రోమీయులు ఓడింపబడతారు.

యేసును, సామాన్యులతో కూడిన అతని సైన్యమును సమస్త అపవిత్రతనుండి దేవాలయాన్ని శుద్ధీకరించి, సద్దూకయ్యులను వారి అధికారపు హోదానుండి పడద్రోస్తారు. యెరూషలేము పట్టబడిన వార్త రోముకు చేరినప్పుడు, శక్తివంతమైన రోమా సైనిక దళాలు యేసునకును ఆయన సైన్యానికిని విరోధంగా వస్తాయి. ఆశ్చర్యం కలిగించే వింతైన స్థిరమైన సంఘర్షణలో, నూతన సామ్రాజ్యం రూపొందడంలో యూదులు రోమీయులను చిత్తుచేస్తారు. ఆ అయిదువేల మందిలో సరాసరి మనిషి అలా జరుగుతుందని ఊహించియుండవచ్చు. ఏదియెలాగున్నా, యేసు మనస్సులో వేరే యింకేదో ఉన్నట్టుంది.

## వారి, మన పొరపాటు

వారి ఎదురు చూపులు ఉన్నతంగాను, ఉత్సాహము హెచ్చు స్థాయిలోను ఉరకలేస్తున్నప్పుడు, బొత్తిగా ఎదురు చూడని దానిని యేసు చేశాడు. “మరల కొండకు ఒంటరిగా” వెళ్లాడు (6:15). తాను చేస్తున్నదంతా తెలిసి ఆ దినమంతా పర్వతం మీద గడిపినవాడు ఆయన ఒక్కడే కావచ్చు. తాను సాధించుటకు కష్టపడిన లక్ష్యంనుండి యేసు తొలగినట్లు ఆ పన్నిద్దరికిని, అయిదువేల మందికిని అనిపించి ఉండవచ్చు.

నేను ఆలోచించే పోలిక యిలా ఉంది: ఒక వ్యక్తి దేశానికి నాయకుడు కావాలని నాలుగేండ్లపాటు ఎంతో ప్రయాసపడ్డాడు. తాను ఆ పదవిని చేజిక్కించుకొనడానికి అతడు దీర్ఘమైన గంటలు ప్రచారం చేయడంలో మునిగిపోయాడు. సంవత్సరానికి 52 వారాలు ప్రయాణాలు సాగించాడు. అతని శ్రమ సార్థకమయింది; ప్రాథమిక ఎన్నికలలో, తన పార్టీ నామినేషన్ దక్కించుకొనడానికి అవసరమైనంత మంది డెలిగేట్లను సంపాదించుకొన్నాడు. ఏదియెలాగున్నా, కన్వెన్షన్ జరిగినప్పుడు, నామినేట్ చేయబడే ఓట్లు తీసికొంటు ఉండడం జరిగినప్పుడు, జరగడానికి వీలులేనిది ఒకటి జరిగినట్టుంది. అభ్యర్థి పేరు గురుతుల మీద వేసి వేలకొలది మంది తమ సపోర్టును కనుపరచుతూ జైజైలు కొట్టుతూ ఉండగా, ఆ వ్యక్తి కుర్చీలోనుండి లేచి ఆ సభ మధ్యనుండి నడిచిపోతే ఎలాగుంటుందో, అలాటిదానితో దీన్ని పోల్చవచ్చు. అలాటి కార్యం యోచింప వీలుపడనిది – కాని అయిదువేల మంది యేసును రుజువు చేయడానికి సిద్ధపడినప్పుడు ఆయన చేసిన

దానికంటె ఇది ఎక్కువది కాదు.

తన అంతిమ లక్ష్యంమీద గురి ఉంచడంలో అసమానమైన సామర్థ్యాన్ని యేసు తిరిగి ప్రదర్శించాడు. జన సమూహము యొక్క పొగడ్తలతో కూడిన ఉద్దేశాలు దేవుని అంతిమ ఉద్దేశాన్ని జరిగించవు అనే విషయం ఆయనకు తెలుసు; సముద్రం చేసే తిరుగుబాటు లోకాన్ని పాపంనుండి రక్షింపనేరదు. పైగా, ప్రస్తుతపు వారి మానసిక స్థితిలో ఏ తర్కం పని చేయదు. అందువలన, ఆయన మెల్లగా నడిచిపోయాడు!

ఈ లేఖనపు "ప్రతిబింబంలో" నాకు కన్పించే రెండు దృశ్యాలు నాకు బాధ కలిగించాయి. నా మొదటి అక్కర ఏమంటే – మన మోల్డ్ (భావన) లోనికి యేసును కుదించేలా ప్రయత్నించే మానవ స్వభావం. తాను ఎవరైయున్నాడో మనకు తెలియపరచే దానికి బదులుగా, యేసుపై మన ఎదురు చూపులను నిలుపగోరతాం. యేసు మనవంటివాడని కొన్ని సార్లు మనం ఆలోచిస్తాం కదూ? అమెరికా వారు అమెరికా వాడైనట్టు ఆలోచింప మొదలుపెడతారు, ఇండియా వారు ఆయన ఇండియన్ అయినట్టు భావన కలిగియుంటారు. ఇంగ్లీషు మాట్లాడే జనులు యేసు ఇంగ్లీషు మాట్లాడాడని అనుకుంటారు, స్పెయిన్‌వారు యేసు స్పెయిన్ భాషను యిష్టపడ్డట్టు భావన కలిగియుంటారు. ధనికులు ఆయనను ధనికుడుగా చూస్తారు, పేదవారు ఆయన్ను పేదవాడిగా చూస్తారు. విద్యావంతులు ఆయన్ను విద్యావంతుడుగా చూస్తూ ఉండగా, విద్యలేనివారు బడికి వెళ్లడమంటే ఆయనకు నమ్మకం లేనట్టుగా చూస్తారు. ఉద్వేగంతో ఉన్న ప్రజలు ఆయన ఉద్వేగి అన్నట్టును, నెమ్మదిగా ఉండేవారు ఆయనను నెమ్మదిపరుడని తలంచుతారు. అయిదువేల మధ్యనుండి ఆయన నడిచిపోవడం మనం వీక్షించినప్పుడు, మన ఎదురు చూపులు ఆయన మీద పెట్టడం ఎంత తప్పో మనం గుర్తు చేయబడతాం. లోకమంతా తనను అపార్థం చేసికొన్నా, ఆయన మాత్రం తన తండ్రి చిత్తం నెరవేర్చడానికి కృత నిశ్చయుడై ఉన్నాడు.

మరొక హెచ్చరిక ఏమంటే – తాత్కాలికపు సమస్యలలో మనం మునిగిపోయి దీర్ఘకాలపు పరిష్కారాలను మనం అలక్ష్యం చేసే అపాయమున్నట్టు ఈ లేఖన భాగం తెలుపుతోంది. యేసు కాలపునాటి యూదులు రోమా ఆధిపత్యం క్రింద మగ్గిపోయి ఉన్నారు. ఇశ్రాయేలుకు రాజకీయ స్వాతంత్ర్యం ఎవరో ఒకరు తేవాలని వారు కోరుకొంటున్న సమయంలో, "లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్లను" వారు అలక్ష్యం చేశారు (1:29). మనం ఎప్పుడైనా అలా చేశామా? తాత్కాలికమైన సమస్యలలో అక్కర చూపి జీవితం యొక్క మహా గొప్ప సమస్యల మీదనుండి దృష్టి కోల్పోయామా? పాపంనుండి విడుదల పొందగోరేదానికంటె, పన్నులనుండి, బాధనుండి, సంఘర్షణనుండి, ఒత్తిడినుండి లేక పనినుండి విడుదల పొందగోరామా? యేసు మన ఎదురు చూపులకు సరిపోయి, మన ప్రణాళికను అనుసరించాలని నిర్బంధించినప్పుడు, ఆ పర్వతం మీద అయిదువేలమంది చేసినట్టు మనమును చేస్తాం ... యేసు వారి వద్దనుండి నడిచిపోయాడు.

## ముగింపు

దాదాపు 2 సంవత్సరాల క్రిందట తొలిసారిగా 4-D స్టీరియో గ్రాంను చూచాను.[4] నేను నా కుటుంబంతో షాపింగ్ కాంప్లెక్స్‌కు వెళ్లాను. కొయ్య చట్టంతో నిలుపబడిన నల్లబల్ల మీద పోస్టర్స్ చుట్టు జనులు గుమికూడారు. ఆ పోస్టర్స్‌లో ఆకర్షణీయమైన వర్ణములుగల పలు విధములైన బొమ్మలున్నాయి. మేమందరం నిలిచి వాటిని తిలకించాం. ఆ నమూనాల్లో దాగియున్న రమ్యమైన రూపాలను కొందరు చూడగలిగారు, కాని యితరులు వాటినెన్నటికిని "చూడని"వారైయున్నారు.

యోహాను 6:1-15 ఆ స్టీరియో గ్రాం వంటిది. ఆ పటం అడుగు భాగాన "విజయం" అనే ఒకే పదం ఉంది! దాగియున్న రూపాన్ని చూడాలనే ఉద్దేశంతో మనం చుట్టూ నిలిచాం. మనం ఏమి చూడాలని కోరుతున్నాం? కొందరు డాలరు గురుతు చూడగోరవచ్చు, మరి కొందరు దేశపు పార్లమెంట్ భవనం చూడగోరవచ్చు. కొందరు తప్పక భవనాన్ని చూస్తారు, యింకా కొందరు టాంక్స్‌తోను బాంబులతోనూ కూడిన తృటికాలపు దృశ్యాన్ని కనుగొనవచ్చు. అప్పుడు, అందులో దాగియున్న రూపాన్ని చూచి, "ఓ, నేను చూచాను" అని నెమ్మదిగా అనవచ్చు. ఒకనివెంట ఒకడు, ఆ పటాన్ని చూడనారంభించాడు, అయితే అది ఎవడును ఎదురు చూచింది కాదు. దానికి బదులు, "విజయం!" సిలువగా ఉంది.

---

సూచనలు

[1]John Barton, Work Report, December 1994. [2]The word means "a little, little boy." [3]యోహాను 1:40, 41; 12:20-22. [4]"ఫోర్ డైమెన్షనల్ స్టీరియో గ్రాం" అనేది ఒకటికంటె ఎక్కువైన కోణాల్లో లేక స్థాయిలలో చూచే పటమైయుంది. మొదట అలా చూడగానే, సాధారణంగా తారుమారుగా ఉన్న రంగులుగా కన్పిస్తుంది. సరియైన విధానంలో నమూనా లేక మాదిరి గుండా ఒకడు వీక్షించినట్టయితే, రెండవ రూపం – త్రీ డైమెన్షనల్ పిక్చర్ – ఫోకస్‌లోనికి వస్తుంది.